


# మన దునియా

Our News Our World

RNI Number
TELTEL/2023/85680

మన అక్షరం - మన ప్రపంచం

సంపుటి : 3 | సంచిక : 257 | మే 15 శుక్రవారం 2026 | పేజీలు : 8 | వెల రూ. 4.00/-







# ఎనీ టైమ్ మద్యం..

## అక్కడ బెల్ట్ షాపుల వ్యాపారం వెనుక ఉన్నది ఎక్సైజ్ అధికారులేనా..?




- వీధివీధినా బెల్ట్ షాపులు..
- గ్రామాల్లో మద్యం ఏరులైపారుతోంది.
- అక్రమ దందాకు అండగా ఎక్సైజ్ అధికారులే.నా..?
- ప్రతి గ్రామానికో మెడికల్ షాప్ ఉంటుందో ఉండదో కానీ, వీధికొక బెల్ట్ షాప్!
- యువత భవిష్యత్తును అంధకారంలోకి నెట్టేసున్న మద్యం దందా



అక్రమ దందా అరికట్టేది ఎవరు..?




**ఉమ్మడి నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మన దునియా:**

గ్రామాల్లో మద్యం ఏరులైపారుతోంది. అక్రమంగా నిర్వహిస్తున్న బెల్ట్ దందా జోరు పెరుగుతున్నది. ప్రతీ గ్రామానికో మెడికల్ షాప్ ఉంటుందో ఉండదో కానీ, వీధికొక బెల్ట్ షాప్ ఉంటుందంటే అతిశయోక్తి కాదు. ఎప్పుడో ఎలక్షన్లప్పుడో, కొన్ని సందర్భాల్లో నామమాత్రంగా చర్యలు తీసుకుంటున్న పోలీస్, ఎక్సైజ్ శాఖలు తర్వాత వారికి సహకరించినంత పని చేస్తున్నారు.నిజామాబాద్ జిల్లా మండలంలో మోపాల్ , గాంధారి,ఇందల్వాయి,ధర్పల్లి, సిరికొండ, ఆర్మూర్ బాల్కొండ, నియోజకవర్గం కమ్మర్పల్లి, నవీపేట్ మండలాల్లో ప్రత్యేకంగా ఇచ్చినట్లు తెలిపారు. ప్రభుత్వం లైసెన్సు ఇచ్చిన అధికారికంగా ఉన్న వైన్సులున్నాయి. వీటి ద్వారా మండలంలో వినియోగదారులకు మద్యం సరాఫరా చేయాలి. అయితే వైన్సులకు వెళ్లలేనివారు, రాత్రి వైన్సులు లేని సమయంలో మద్యం అవసరం ఉన్నవారు బెల్టాపుల్లోనే కొనుగోలు చేస్తున్నారు. వీరికి వైన్సు నిర్వహకులు కొండంత అండగా ఉంటున్నారు. మీ దగ్గరికి ఎవరూ రారు.. మేము చూసుకుంటాం అని భరోసానిస్తున్నారు. అందుకుగానూ ఒక్కో బీరుపై రూ.10, మద్యం బాటిల్‌పై రూ.10 నుంచి 30 వసూలు చేస్తున్నారు. బెల్ట్ షాప్ నిర్వహకులు వినియోగదారుల నుంచి ఒక్కో సీసాపై

(మిగతా 2వ పేజీలో..)

# నీట్ పరీక్ష రద్దుపై రేవంత్ రెడ్డి స్పందన

**పేపర్ లీక్ తో నీట్ పరీక్ష రద్దు**

**పారదర్శకమైన విచారణ జరపాలన్న రేవంత్ రెడ్డి**

**పోటీ పరీక్షలు విద్యార్థుల జీవితాలను నాశనం చేయకూడదని వ్యాఖ్య**

నీట్ యూజీ 2026 పరీక్ష రద్దు, పేపర్ లీక్ అంశంపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్రంగా స్పందించారు. దేశవ్యాప్తంగా సుమారు 22.79 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తుతో ముడిపడి ఉన్న ఈ అంశంపై కేంద్రం పారదర్శకమైన విచారణ జరపాలని ఆయన డిమాండ్ చేశారు. పరీక్ష రద్దు నిర్ణయంతో

(మిగతా 2వ పేజీలో..)



# ఫార్ములా ఈ-కార్ రేసు... కేటీఆర్ కు నోటీసులు

**కేటీఆర్‌కు ఏసీబీ కోర్టు సమన్లు**

**జూలై 31న విచారణకు హాజరు కావాలని ఆదేశం**

**ఫార్ములా ఈ రేస్ కేసులో ఏ1గా కేటీఆర్**

ఫార్ములా ఈ-కార్ రేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది.

2



# మంత్రి సీతక్కకు టీఆర్ఎస్ అధ్యక్షురాలు కవిత విజ్ఞప్తి

**స్త్రీ నిధిలో జరుగుతున్న అక్రమాలపై స్పందించాలన్న కవిత**

**స్త్రీనిధిలో అక్రమాలకు కేంద్ర బిందువైన ఎండీపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి**

**సంస్థను తన గుప్పెట్లో పెట్టుకోవడానికి ఎక్స్ అఫీషియో ఛైర్మన్ పదవిని కొట్టేయడానికి స్కెచ్ వేశాడని ఆరోపణ**



(మిగతా 2వ పేజీలో..)

# సీఎం విజయ్ కీలక నిర్ణయం.. తమిళనాడు ప్రభుత్వ ఉద్యోగులకు గుడ్ న్యూస్

**తమిళనాడు ప్రభుత్వ ఉద్యోగులకు కరవు భత్యం పెంపు**

**డీఏను 58 శాతం నుంచి 60 శాతానికి పెంచిన విజయ్ సర్కార్**

**ఈ నిర్ణయంతో 16 లక్షల మంది ఉద్యోగులు, పెన్షనర్లకు లబ్ధి**

**ప్రభుత్వంపై ఏటా రూ.1,230 కోట్ల అదనపు భారం**

**2026 జనవరి 1 నుంచే ఈ పెంపు వర్తింపు**

తమిళనాడులోని ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లకు ముఖ్యమంత్రి విజయ్ ప్రభుత్వం గురువారం శుభవార్త అందించింది. వారి కరవు భత్యాన్ని (డీఏ) 2 శాతం

(మిగతా 2వ పేజీలో..)



మన దునియా
మన అక్షరం – మన ప్రపంచం

# నీట్ పరీక్ష రద్దుపై రేవంత్ రెడ్డి స్పందన

(మొదటి పేజీ తరువాయి)

లక్షలాది మంది విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తీవ్ర ఆందోళనలో ఉన్నారని, ఇలాంటి ఘటనలు పరీక్షల వ్యవస్థపై ఉన్న విశ్వసనీయతను దెబ్బతీస్తాయని సీఎం ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా పేపర్ లీక్ మాఫియాపై ఉక్కుపాదం మోపాలని, విద్యార్థులు మళ్లీ ఇబ్బంది పడకుండా కేంద్ర ప్రభుత్వం తక్షణమే పటిష్ఠమైన చర్యలు తీసుకోవాలని రేవంత్ రెడ్డి సూచించారు. పోటీ పరీక్షలు అనేవి విద్యార్థుల ప్రతిభకు వేదిక కావాలి తప్ప, వారి జీవితాలను నాశనం చేసే సాధనాలుగా మారకూడదని ఆయన హితవు పలికారు. ఇదే సమయంలో ఆయన రాజకీయంగా కూడా విమర్శలు గుప్పించారు. పరీక్షల నిర్వహణలో వైఫల్యాలు, పేపర్ లీక్ ఘటనల విషయంలో గత ప్రభుత్వ తీరు, ఇప్పుడు కేంద్రంలోని బీజేపీ వైఖరి ఒకేలా ఉందంటూ రేవంత్ రెడ్డి చురకలు అంటించారు.

# ఫార్ములా ఈ-కార్ రేసు... కేటీఆర్ కు నోటీసులు

(మొదటి పేజీ తరువాయి)

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు ఏసీబీ కోర్టు సమన్లు జారీ చేసింది. ఆయనతో పాటు ఏ2గా ఉన్న ఐఏఎస్ అధికారి అర్వింద్ కుమార్, ఏ3 హెచ్ఎండీఏ మాజీ చీఫ్ ఇంజినీర్ బీఎల్ఎన్ రెడ్డి, ఏ4 స్పోర్ట్స్ కన్సల్టెంట్ కిరణ్ మల్లేశ్వర్ రావులకు సమన్లు జారీ అయ్యాయి. జూలై 31వ తేదీన విచారణకు హాజరు కావాలని ఏసీబీ కోర్టు అందులో పేర్కొంది. ఈ కేసులో కేటీఆర్ ఏ1గా ఉన్నారు. 2023లో నిర్వహించిన ఫార్ములా ఈ-కార్ రేసు కేసులో నిబంధనలకు విరుద్ధంగా విదేశీ సంస్థకు రూ.55 కోట్లు మళ్లించినట్లు ఏసీబీ చార్జ్‌షీట్‌లో పేర్కొంది.

# సీఎం విజయ్ కీలక నిర్ణయం.. తమిళనాడు ప్రభుత్వ ఉద్యోగులకు గుడ్ న్యూస్

(మొదటి పేజీ తరువాయి)

పెంచుతూ కీలక నిర్ణయం తీసుకుంది. దీంతో డీఏ 58 శాతం నుంచి 60 శాతానికి పెరిగింది. ఈ నిర్ణయం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా సుమారు 16 లక్షల మందికి ప్రయోజనం చేకూరనుంది. కేంద్ర ప్రభుత్వం తమ ఉద్యోగులకు డీఏను 58 శాతం నుంచి 60 శాతానికి పెంచిన నేపథ్యంలో, అదే ప్రయోజనాన్ని రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు కూడా వర్తింపజేస్తున్నట్లు ప్రభుత్వం ఒక అధికారిక ప్రకటనలో తెలిపింది. ఈ పెంపు 2026 జనవరి 1 నుంచే వర్తిస్తుందని స్పష్టం చేసింది. ఈ డీఏ పెంపు వల్ల రాష్ట్ర ఖజానాపై ఏటా సుమారు రూ.1,230 కోట్ల అదనపు భారం పడనుందని అధికారులు అంచనా వేశారు. అయినప్పటికీ, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్ల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రభుత్వం పేర్కొంది. ప్రజా సంక్షేమ పథకాల అమలులో ఉద్యోగుల పాత్ర కీలకమని ముఖ్యమంత్రి విజయ్ నేతృత్వంలోని ప్రభుత్వం ఈ సందర్భంగా గుర్తు చేసింది. ప్రభుత్వ తాజా నిర్ణయంపై ఉద్యోగ సంఘాలు, పెన్షనర్ల సంఘాలు హర్షం వ్యక్తం చేశాయి. పెరుగుతున్న ద్రవ్యోల్బణం, జీవన వ్యయాల నుంచి ఇది కొంత ఉపశమనం కలిగిస్తుందని వారు అభిప్రాయపడ్డారు. పెంచిన డీఏ, బకాయిల చెల్లింపునకు సంబంధించి ప్రభుత్వం త్వరలో పూర్తిస్థాయి ఉత్తర్వులు జారీ చేయనుంది.

# ఇక ఫస్టియర్ లోనూ ప్రాక్టికల్స్... తెలంగాణ ఇంటర్ లో కీలక మార్పులు!

**విద్యార్థుల్లో ప్రాక్టికల్స్ నాలెడ్జ్, కాన్సెప్ట్ ఆధారిత అభ్యాసం పెంచడమే లక్ష్యంగా మార్పులు**

**2026-27 ఆర్థిక సంవత్సరం నుంచి కొత్త విధానం అమలు**

**ఇంటర్ ఫస్టియర్ నుంచే ప్రాక్టికల్స్**

ఇంటర్ విద్యా విధానంలో కీలక మార్పులు చేపట్టేందుకు తెలంగాణ ఇంటర్మీడియట్ విద్యామండలి సిద్ధమైంది. 2026-27 ఆర్థిక సంవత్సరం నుంచి కొత్త విధానాన్ని అమలు చేయాలని నిర్ణయించింది. ఫస్టియర్ నుంచి ప్రాక్టికల్స్, ఫైనల్ పరీక్షకు మార్కుల తగ్గింపు వంటి వివిధ మార్పులు చోటుచేసుకోనున్నాయి. విద్యార్థుల్లో ప్రాక్టికల్ నాలెడ్జ్, కాన్సెప్ట్ ఆధారిత అభ్యాసం పెంచడమే లక్ష్యంగా మార్పులు చేసింది. ఇప్పటి వరకు ఇంటర్ సెకండియర్‌లో ప్రాక్టికల్స్ నిర్వహించేవారు. ఇక నుంచి ఫస్టియర్ నుంచే ప్రాక్టికల్స్ ఉంటాయి. ఫిజిక్స్, కెమిస్ట్రీ, బోటనీ, జువాలజీ విభాగాల్లో మొదటి సంవత్సరం విద్యార్థులకు ప్రాక్టికల్స్ నిర్వహిస్తారు. ఫస్టియర్, సెకండియర్‌లలో 15 మార్కుల చొప్పున ప్రాక్టికల్స్ నిర్వహణ ఉంటుంది. దీంతో విద్యార్థులు ఫస్టియర్‌లోనూ థియరీతో పాటు ప్రయోగాత్మక పరిజ్ఞానాన్ని అభివృద్ధి చేసుకోవాల్సి ఉంటుంది. మ్యాథ్స్ బోధనలోనూ సంప్రదాయ పద్ధతికి భిన్నంగా, యాక్టివిటీ బేస్డ్ లెర్నింగ్‌ను తీసుకురానుంది. దీని ద్వారా విద్యార్థులు సూత్రాలను సులభంగా అర్థం చేసుకోవడం, సమస్య పరిష్కార నైపుణ్యాలు పెంపుందించుకోవడం, కాన్సెప్ట్ ఆధారిత విద్యను అభ్యసించడానికి అవకాశం ఉంటుంది. ప్రస్తుతం మ్యాథ్స్‌లో 75 మార్కులకు ఫైనల్ పరీక్షలు ఉన్నాయి. ఈ మార్కులను 60కి తగ్గించే అవకాశముంది. మిగిలిన మార్కులను ఇంటర్నల్ అసెస్‌మెంట్ ప్రాక్టికల్స్, యాక్టివిటీ బేస్డ్ లెర్నింగ్ ఆధారంగా మిగిలిన మార్కులను కేటాయించవచ్చని సమాచారం. తెలుగు, హిందీ, ఇంగ్లీష్ వంటి భాషా విభాగాల్లో కూడా 20 మార్కులను ఇంటర్నల్ అసెస్‌మెంట్ కింద కేటాయించనుంది. సెమినార్లు, అసైన్‌మెంట్లు, క్లాస్ రూమ్ పనితీరు ఆధారంగా మార్కులు కేటాయించే అవకాశం ఉంది. ఈ కొత్త విధానం ద్వారా విద్యార్థులపై పరీక్షల ఒత్తిడి కొంతమేర తగ్గించే అవకాశం ఉందని విద్యావేత్తలు భావిస్తున్నారు. దీంతో కేవలం ఫైనల్ పరీక్ష ఆధారంగా మాత్రమే కాకుండా, సంవత్సరం పొడువునా విద్యార్థుల పనితీరును అంచనా వేసే విధానం అమల్లోకి వస్తుంది. విద్యర్థుల్లో సృజనాత్మకత, విశ్లేషణాత్మక ఆలోచన, ప్రాక్టికల్ నాలెడ్జ్ పెంపొందించే లక్ష్యంతో జాతీయ విద్యా విధానానికి అనుగుణంగా ఇంటర్ బోర్డు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.

# ఎనీ టైం మద్యం.. అక్కడ బెల్ట్ షాపుల వ్యాపారం వెనుక ఉన్నది ఎక్సైజ్ అధికారులేనా..?

(మొదటి పేజీ తరువాయి)

రూ.30-50 వసూలు చేస్తున్నారు.

**వైన్సుల్లో స్పెషల్ కౌంటర్..**

ఈ బెల్ట్ షాపుల నిర్వహకులకు మద్యం అమ్మేందుకు వైన్సుల్లో స్పెషల్ కౌంటర్లు ఏర్పాటు చేస్తున్నారు. సాధరణంగా వినియోగదారులకు ఇచ్చే కౌంటర్‌తో పాటు పక్కనే ప్రత్యేక షెట్టర్ ఏర్పాటు చేసి విక్రయిస్తున్నారు. చట్టపరంగా ఒక వ్యక్తికి పరిమిత స్థాయిలోనే మద్యం అమ్మాలి. కానీ బెల్ట్ నిర్వహకుల నుంచి అక్రమంగా వసూళు చేసుకుని ఎన్నంటే అన్ని కాటన్లు ఇచ్చేస్తున్నారు. వీరు ఇస్తున్న అండతో గ్రామాల్లో విచ్చలవిడి అమ్మకాలు యథేచ్ఛగా కొనసాగుతున్నాయి. పెద్ద గ్రామాల్లో గ్రామానికి పదిపైనే ఉండగా.. చిన్న గ్రామాల్లో సైతం నాలుగైదు దుకాణాలు ఉంటున్నాయి.

**కిరాణ కొట్టులే.. బెల్ట్ షాపులు..**

ఒకప్పుడు బెల్ట్ షాపులు గ్రామానికి రెండు మూడు భయంభయంగా నిర్వహించేవారు. కానీ నేడు విచ్చలవిడిగా కొనసాగుతున్నాయి. అయితే బెల్ట్ షాపులంటే మద్యం దుకాణాల్లా కనిపించవు. గ్రామాల్లో ఉన్న కిరణాషాపుల్లోనే చాలావరకు మద్యం అమ్మకాలు నిర్వహిస్తున్నారు. ఏ రాత్రి వెళ్లినా వీరి వద్ద మద్యం లభిస్తుంది. ఎన్నికల సమయంలో అడపాదడపా దాడులు చేసే ఆబ్కారీ శాఖ, పోలీసులు మళ్లీ గ్రామాల వైపు అధికారులు కన్నెత్తి చూడకపోవడంతో ఇష్టారీతిన అమ్మకాలు కొనసాగిస్తున్నారు.

**తరుచూ గొడవలు..**

వైన్సులు రాత్రి 10 గంటలకు మూసివేయడంతో మందుబాబులు బెల్ట్ షాపుల్లో కొనుగోలు చేయడానికి వచ్చి తరుచూ గొడవలు సృష్టిస్తున్నారు. ఆయా షాపుల పక్కనున్న కుటుంబాలకు ఇబ్బందులు కలిగేలా వ్యవహరిస్తున్నారు. ఇటీవల బెల్టాపుల నిర్వహకులు అర్థరాత్రి గొడవ పెట్టుకుని ఓ వర్గం మరో వర్గం ఇంటి పైకి వెళ్లి భీభత్సం సృష్టించి పోలీసులకే చుక్కలు చూపించారు. ఇరు వర్గాలపై ఎల్ఎండీ, ఎసిపి, ప్రకాష్ మాట్లాడుతూ. సీరియస్ అయి కేసు నమోదు చేశారు. అయినా మళ్లీ రహస్యంగా అర్థరాత్రి అమ్మకాలు జరుపుతున్నారని స్థానికులు చెబుతున్నారు. ఈ బెల్టాపులను నిర్మూలించి ప్రశాంతత కల్పించాలని అధికారులను ప్రజలు కోరుతున్నారు.

**అర్థరాత్రి 100కు ఫోన్లు..**

గ్రామాల్లో నిత్యం ఎక్కడోచోట తాగుబోతులు గొడవలు సృష్టిస్తున్నారు. మళ్లీ వారే డయల్ 100కు ఫోన్ చేసి ఫిర్యాదులు చేస్తున్నారు. అలాగే బెల్ట్ షాపుల్లో ఉద్దెర ఇవ్వకపోయినా డయల్ 100కు కాల్స్ చేసి పోలీసులను తిప్పలు పెడుతున్నారు. ఏదైనా సంఘటన జరిగిందని బ్లూకోల్ట్స్ పోలీసులు గ్రామాలకు చేరుకునే సరికి అక్కడి నుండి వెళ్లిపోతున్నారు.

**కేసులు నమోదు చేస్తాం..**

నిజామాబాద్ రూరల్, సర్కిల్ పరిధిలోని మోపాల్, మండలాల్లో నిత్యం మా సిబ్బంది సోదాలు నిర్వహిస్తున్నారని సీఐ, కేసులు వేస్తున్నాను చెప్పారు. ఇటీవలే అక్రమంగా మద్యం అమ్మకాలు చేస్తున్న వారిపై 4 కేసులు సైతం నమోదు చేశాం. అక్రమంగా మద్యం నిల్వ చేసి అమ్మకాలు జరిపితే చర్యలు తీసుకుంటాం. తమ ఎస్ఐలు రోజుకో మండలానికి వెళ్లి తనిఖీలు నిర్వహిస్తున్నారని వెల్లడించారు.

# మంత్రి సీతక్కకు టీఆర్ఎస్ అధ్యక్షురాలు కవిత విజ్ఞప్తి

(మొదటి పేజీ తరువాయి)

మంత్రి సీతక్కకు తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత కీలక విజ్ఞప్తి చేశారు. ఆమె శాఖలో జరుగుతున్న అక్రమాలపై స్పందించాలని కోరారు. స్త్రీనిధిలో అక్రమాలకు కేంద్ర బిందువైన సంస్థ ఎండీపై చర్యలు తీసుకోవాలని ఆమె సూచించారు. ఈ మేరకు కవిత 'ఎక్స్' వేదికగా ట్వీట్ చేశారు. మహిళల ఆర్థిక సాధికారతకు తోడ్పాటునివ్వాల్సిన స్త్రీనిధి సంస్థ అక్రమార్కులకు అడ్డంగా మారిందని ఆరోపించారు. సంస్థను తన గుప్పెట్లో పెట్టుకుని అనేక అక్రమాలకు కారకుడైన ఎండీ, ఇప్పుడు దొడ్డిదారిన సంస్థకు ఎక్స్ అఫీషియో ఛైర్మన్ పదవిని కొట్టేయడానికి స్కెచ్ వేశారని ఆరోపించారు. ప్రభుత్వ పెద్దల అండదండలతో ఈ నెల 16వ తేదీన స్త్రీనిధి ఉద్యోగుల సమావేశంలో ఎక్స్ అఫీషియో ఛైర్మన్ పోస్టును తీసుకోవడానికి పక్కా ప్రణాళికలు సిద్ధం చేసుకున్నారని పేర్కొన్నారు. సదరు ఎండీ పదవీకాలం ఈ నెల 23వ తేదీతో ముగియనుందని, దీంతో ఆయన సంస్థను ఎలాగైనా తన అధీనంలోనే ఉంచుకోవడానికి ప్రయత్నిస్తున్నాడని మండిపడ్డారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వని కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమార్కులను దొడ్డిదారిలో కీలక పోస్టుల కొనసాగించేందుకు ఎంతకైనా దిగజారుతోందని విమర్శించారు. తన శాఖలో జరుగుతున్న అక్రమాలపై మంత్రి సీతక్క స్పందించాలని కోరారు. స్త్రీ నిధిలో అక్రమాలకు కేంద్ర బిందువైన సంస్థ ఎండీపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. స్త్ర నిధిలో నియామకాలు పారదర్శకంగా జరిగేలా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టమైన ఆదేశాలు ఇవ్వాలని సూచించారు.

# ఉదయనిధి స్టాలిన్ పై రాష్ట్రపతికి ఫిర్యాదు చేసిన తెలంగాణ న్యాయవాది

**సనాతన ధర్మంపై మళ్లీ అనుచిత వ్యాఖ్యలు చేసిన ఉదయనిధి**

**రాష్ట్రపతి కార్యాలయంలో ఫిర్యాదు చేసిన న్యాయవాది రామారావు**

**కోట్లాది హిందువుల మనోభావాలు దెబ్బతినేలా ఉదయనిధి వ్యాఖ్యలు ఉన్నాయని ఫిర్యాదు**

**ఆయన వ్యాఖ్యలు మీడియాలో, సోషల్ మీడియాలో ప్రసారం కాకుండా చర్యలు తీసుకోవాలని విన్నపం**

తమిళనాడు మాజీ ఉప ముఖ్యమంత్రి, డీఎంకే శాసనసభాపక్ష నేత ఉదయనిధి స్టాలిన్ సనాతన ధర్మంపై చేసిన వ్యాఖ్యలు మళ్లీ విమర్శలపాలు అవుతున్నాయి. తమిళనాడు అసెంబ్లీలో ఎమ్మెల్యేల ప్రమాణస్వీకారం కార్యక్రమం సందర్భంగా కూడా సభలో ఆయన సనాతన ధర్మానికి వ్యతిరేకంగా మాట్లాడారు. గతంలో కూడా సనాతన ధర్మంపై ఆయన చాలా తీవ్ర వ్యాఖ్యలు చేశారు. సనాతన ధర్మం మలేరియా, డెంగీ వంటిదని... దాన్ని అంతం చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ వ్యాఖ్యల ప్రభావం డీఎంకేపై తీవ్ర ప్రభావాన్ని చూపింది. ఎన్నికల్లో డీఎంకే ఓడిపోవడానికి ఈ వ్యాఖ్యలు కూడా ఒక ప్రధాన కారణమే. మరోవైపు సనాతనంపై ఉదయనిధి చేసిన వ్యాఖ్యలపై తెలంగాణకు చెందిన హక్కుల న్యాయవాది రామారావు ఏకంగా భారత రాష్ట్రపతికి ఫిర్యాదు చేశారు. రాష్ట్రపతి కార్యాలయంలో ఉదయనిధి స్టాలిన్‌పై అధికారికంగా ఫిర్యాదు చేశారు. ఉదయనిధి వ్యాఖ్యలు కేవలం ఒక భావప్రకటన మాత్రమే కాదని, అవి కోట్లాది మంది హిందువుల మత విశ్వాసాలను తీవ్రంగా గాయపరిచేలా ఉన్నాయని ఆయన తన ఫిర్యాదులో పేర్కొన్నారు. సనాతన ధర్మంపై ఉదయనిధి చేసిన విమర్శలు సమాజంలో విద్వేషాలను పెంచే ప్రమాదం ఉందని రామారావు ఆందోళన వ్యక్తం చేశారు. అందుకే, ఆయన చేసిన ఆ వివాదాస్పద వ్యాఖ్యలు మీడియాలో కానీ, డిజిటల్ సోషల్ మీడియా వేదికల్లో కానీ ప్రసారం కాకుండా తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన రాష్ట్రపతిని అభ్యర్థించారు.



మన దునియా
మన అక్షరం – మన ప్రపంచం
మే । శుక్రవారం । 15 । 2026



# జమ్మికుంటలో బీజేపీ ఆగ్రహ జ్వాల

**బండి సంజయ్‌పై తప్పుడు ప్రచారాన్ని ఖండిస్తూ పోస్టర్లు చించేసిన నాయకులు**

**రాజకీయంగా ఎదుర్కోలేక దుష్ప్రచారం చేస్తున్నారు, అంటూ మండిపాటు**

**మన దునియా హుజురాబాద్ నియోజకవర్గం**



కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్,పై తప్పుడు ప్రచారం చేస్తూ జమ్మికుంట పట్టణంలో అతికించిన వాల్ పోస్టర్లను బీజేపీ నాయకులు గురువారం తీవ్ర ఆగ్రహంతో చించివేశారు. రాజకీయంగా ఎదుర్కోలేకనే కొందరు కావాలనే అసత్య ప్రచారాలకు పాల్పడుతున్నారని బీజేపీ శ్రేణులు మండిపడ్డాయి.కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని జమ్మికుంట పట్టణంలో బండి సంజయ్ కుమార్ ఫోటోతో పాటు బండి భగీరథ చిత్రాన్ని ఉంచి వాల్ పోస్టర్లు అతికించడం వివాదాస్పదంగా మారింది. నిన్న న్యాయస్థానానికి బండి భగీరథ హాజరైనప్పటికీ, హాజరు కాలేదన్న తప్పుడు సమాచారంతో పోస్టర్లు ప్రచారం చేయడం దారుణమని నాయకులు ఆరోపించారు. ఇది పూర్తిగా ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నమని వారు పేర్కొన్నారు.ఈ ఘటనపై బీజేపీ శ్రేణులు తీవ్ర నిరసన వ్యక్తం చేశాయి. జమ్మికుంట పట్టణ శాఖ ఆధ్వర్యంలో బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్ నాయకత్వంలో నాయకులు, కార్యకర్తలు పట్టణంలో పర్యటిస్తూ పోస్టర్లను తొలగించారు. ఇలాంటి నీచ రాజకీయాలకు పాల్పడితే సహించబోమని హెచ్చరించారు."ప్రజల్లో పెరుగుతున్న ఆదరణను చూసి కొందరు అసత్య ప్రచారాలతో బండి సంజయ్ ప్రతిష్టను దెబ్బతీయాలని కుట్ర చేస్తున్నారు. ఇలాంటి ప్రయత్నాలు ఎన్నటికీ ఫలించవు" అని నాయకులు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో దొంతరవేన రమేష్, యాదవ్, సంపెల్లి సంపత్ రావు, కైలాసకోటి గణేష్, ఆవుల తిరుపతి, శ్రీవర్తి ప్రవీణ్, అడవుల శ్రీధర్, రాయబారం సురేష్, పంజాల అనిల్, ఉడుగుల మహేందర్, సుంకర్ యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు





**అధిక దిగుబడికి శాస్త్రవేత్తల సూచనలు**

**ధాన్యం కొనుగోళ్లలో రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలి, మార్కెట్ చైర్మన్ తవుటం ఝాన్సీ రాణి రవీందర్**

**కమలాపూర్,మన దునియా ప్రతినిధి**

కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ యార్డులో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన "రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు" కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తవుటం ఝాన్సీ రాణి రవీందర్ ముఖ్య అతిథిగా హాజరై రైతులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు పంటల్లో అధిక దిగుబడులు సాధించాలంటే వ్యవసాయ శాస్త్రవేత్తలు సూచిస్తున్న ఆధునిక సాగు విధానాలను అనుసరించాలని కోరారు. మారుతున్న వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా శాస్త్రీయ పద్ధతుల్లో సాగు చేపడితేనే రైతులకు మంచి లాభాలు వస్తాయని తెలిపారు.అనంతరం మార్కెట్ యార్డులో కొనసాగుతున్న మార్క్‌ఫెడ్ మక్కల కొనుగోలు కేంద్రం, ఐకేపీ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. ధాన్యం విక్రయానికి వచ్చే రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా వెంటనే చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కొనుగోలు ప్రక్రియ పారదర్శకంగా, వేగవంతంగా నిర్వహించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ పబ్బు సతీష్, డైరెక్టర్లు గట్టు శ్రీధర్, జనగాని శివకృష్ణ, ఆకినపల్లి బిక్షపతి, కిన్నెర కృష్ణమూర్తి, కార్యదర్శి యాకయ్య, వ్యవసాయ శాఖ అధికారులు, ఫ్యాక్స్ అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ స్కూల్ వద్దు -- ప్రభుత్వ పాఠశాల ముద్దు






**మనదునియా,సంగెం.మే14**

పజా పాలన ప్రగతి ప్రాణళిక బడి బాట కార్య క్రమాలు ఈ రోజు సంగెం మండలం గవిచర్ల గ్రానమంలో ఊా ఆపీసు లో బడిబాట ' అవగాహన సదస్సు జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మండల పరిషత్ పాఠశాల విద్య గురించి ఉపాద్యాయులు ప్రసంగిస్తూ ప్రభుత్వం విద్య కోసం 9 రకాలు తో కూడిన కిట్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు టిఫిన్స్ మధ్యహన బోజనము ప యూనిఫాం బుక్స్ అన్ని సౌకర్యాలను ఏర్పాటుకు సర్కార్ ముందు ఉన్నదని తెలిపారు గవిచర్ల గ్రామ సర్పంచ్ బాషిపాక సదయ్య గారు మాట్లాడు తూ ప్రభుత్వం విద్య కొరకు విద్యార్థుల కొరకు మన పిల్లల కొరకుఎంతో ఖర్చు చేస్తుంది మనం వినియోగించుకోవాలని తెలియజేశారు పిల్లలను అనవసరం గా ప్రైవేట్ స్కూల్ , పంపి తల్లిదండ్రులు లక్షల రూపాయలు ఖర్చు చేసి ఇబ్బంది పడు తున్నారు. మన ప్రభుత్వం ఇంగ్లీష్ మీడియం విద్య తో పాటు అనేక సౌకర్యాలు ఏర్పాటు చేస్తుంది తెలియజేసినారు ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామంలో ఊర చెరువు దగ్గర ఉపాది హమీ పనులు చేస్తున్న పిల్లల తల్లి తండ్రులు గ్రామ ప్రజలు కలిసి సమావేశం ఏర్పాటు చేసి ఉపాధ్యాయ బృందం మరియు గ్రామ సర్పంచ్ వార్డ్ మెంబర్లు ఈ కార్యక్రమం పై ప్రసంగించారు ఈ కార్య క్రమం లో పాల్గొన్న వారు సర్పంచ్ బాషిపాక సదయ్య గారు మరియు ఉప సర్పంచ్ గుమ్మడి సంపత్ మార్కెట్ డైరెక్టర్ అచ్చ నాగరాజు మరియు వార్డు సభ్యులు అచ్చ వర్ష ఫీల్డ్ అసిస్టెంట్ లింగమూర్తి విద్య కమిటీ చైర్మన్ బాషిపాక రాధిక మీడియా ప్రతినిధి యం డి మహబుపాష గుడబోయిన. నవీన్ గుల్ల పెల్లి తిరుపతి నూనె జగన్న కడారి రాములు పాఠశాల ఉపాధ్యాయ బృందం సృజన . వాసుదేవ్ సత్యమ్మూర్తి శ్రేషి దర్ సరస్వతి ప్రధానోపాధ్యాయుడు గౌస్ ఉద్దీన్ ద శ్రీను వాస్ మంజూలా మేడం బాష్పాక శ్రీలత విద్యార్థి తల్లిదండ్రులు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## వివాహ వేడుకకు హాజరైన హుజురాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ రొంటాల సుహాసిని, భీంపల్లి సర్పంచ్ వాసల శ్రీనివాస్, స్వరూప దంపతులు,

**మన దునియా ప్రతినిధి కమలాపూర్**




హన్మకొండ జిల్లా కమలాపూర్ మండల భీంపల్లి గ్రామానికి చెందిన తాళ్లపల్లి పూజ--భాస్కర్‌ల వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ సందర్భంగా వధూవరులకు శుభాకాంక్షలు తెలియజేసిన వారు , వారి దాంపత్య జీవితం సుఖసంతోషాలతో కొనసాగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో భీంపల్లి గ్రామ,వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.కుటుంబ సభ్యుల ఆనందోత్సాహాల నడుమ సంప్రదాయబద్ధంగా నిర్వహించిన ఈ వివాహ వేడుక గ్రామంలో ఆహ్లాదకర వాతావరణాశీ నెలకొంది

# డిఆర్ఓ,జిల్లా రెవెన్యూ అధికారిణికి ఘనసన్మానం




**ఉమ్మడి,నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మన దునియా:**



నిజామాబాద్ జిల్లా రెవెన్యూ అధికారిణిగా గీత బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమెను పలు రెవెన్యూ అసోసియేషన్ల ప్రతినిధులు ఘనంగా సన్మానించారు. నిజామాబాద్ జిల్లా డిఆర్ఓ గీత , టీజీటీఏ, టీజీఆర్?ఎస్?ఏ సంఘాల ఆధ్వర్యంలో..నూతనంగా బాధ్యతలు స్వీకరించిన డీఆర్?వో గీతను ఆమె కార్యాలయంలో గురువారం టీజీటీఏ టీజీఆర్?ఎస్?ఏ ప్రతినిధులు ఘనంగా సన్మానించారు. నాయకులు శేఖర్, దేవి సింగ్, పృథ్వీ, కిషన్, అరుణ, ప్రశాంత్, నితిన్, అశోక్, అమృత్, రమేష్ తదితరులు పాల్గొన్నారు. అధికారిణి గీత హైదరాబాద్‌లోని తెలంగాణ సాంఘిక సంక్షేమ నివాస విద్యాసంస్థల సొసైటీ లో అడిషనల్? సెక్రెటరీగా పనిచేశారు. ఇటీవల ప్రభుత్వం నిర్వహించిన అదనపు కలెక్టర్లు, స్పెషల్? గ్రేడ్? కలెక్టర్ల బదిలీల్లో భాగంగా నిజామాబాద్?కు వచ్చారు. ఆమె తహశీల్దార్? స్థాయి నుంచి డీఆర్వో స్థాయికి పదోన్నతులు పొందారు.

## ఘనంగా పురం అలెక్స్ జన్మదిన వేడుకలు.....

**మన దునియా,నార్కట్ పల్లి,మే 14:**

పట్టణ కేంద్రానికి చెందిన పీవీసి న్యూస్ చానెల్ ఛైర్మెన్ మరియు పవర్ అఫ్ యూట్యూబ్ న్యూస్ ఛానెల్స్ అసోసియేషన్ అంతర్జాతీయ అధ్యక్షులు టైగర్ పురం సంతోష్ కుమార్ తనయుడు పురం అలెక్స్ జన్మదిన వేడుకలు వారి నివాసం డాక్టర్స్ కాలనిలో ఘనంగా నిర్వహించడం జరిగింది.అలెక్స్ తల్లిదండ్రులు టైగర్ పురం సంతోష్ కుమార్ గ్లోరీ చెల్లెలు పురం మధువల్లి వారి స్నేహితులు బంధువులు జన్మదిన వేడుకల్లో పాల్గొని కేక్ కటింగ్ చేసి అలెక్స్ కు తినిపించి జన్మదిన వేడుకల్లో శుభాకాంక్షలు తెలిపిన వారు తెలంగాణ ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి, తమిళనాడు సీఎం జోసఫ్ విజయ్ దళపతి,సినీ నటుడు,నిర్మాత సుమన్ తల్వార్, సల్మాన్ ఖాన్, ప్రభాస్, మహేష్ బాబు, తమిళ్ సూపర్ స్టార్ రజనీకాంత్, అనుష్క, మండలి విఫ్ ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్, నల్లగొండ డిఎస్పీ కోలన్ శివరాం రెడ్డి, ఎస్ ఐ దగ్గల క్రాంతికుమార్, హయత్నగర్ సీఐ పి. నాగరాజు, నల్గొండ రూరల్ ఎస్ఐ సైదాబాబు, తీర్మాగిరి ఎస్ఐ గుత్తా వెంకట్ రెడ్డి తదితరులు అలెక్స్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.



మన దునియా
మన అక్షరం - మన ప్రపంచం

## తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం జూన్ 2ను పురస్కరించుకొని తెలంగాణ ఉద్యమ స్ఫూర్తి పురస్కారాలకు దరఖాస్తు ఆహ్వానం





**మన దునియా , వాజేడు , మే 14**

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం జూన్ 02- 06- 2026 న శుభ సందర్భంలో పురస్కరించుకొని తెలుగు వెలుగు సాహితి వేదిక జాతీయ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఈ క్రింది పురస్కారాలకు ఆహ్వానిస్తున్నారుతెలంగాణ స్ఫూర్తి నంది పురస్కారం తెలంగాణ కీర్తి స్వర్ణ కంకణ పురస్కారం తెలంగాణ ఉద్యమ స్ఫూర్తి పురస్కారం ఆచార్య కొత్తపల్లి జయశంకర్ ఉద్యమ పురస్కారం కాళోజీ సాహితీ సేవ పురస్కారం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పురస్కారాలకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు తెలుగు వెలుగు సాహితీ వేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ పోడి శెట్టి విష్ణువర్ధన్ చైర్మన్ పోలోజు రాజ్ కుమార్ జాతీయ అధ్యక్షులు డాక్టరు అప్పినపల్లి భాస్కరాచారి కార్య నిర్వహణ అధ్యక్షులు కాసుల కిరణ్ కుమార్ వేముల తిరుపతిరెడ్డి ఒక ప్రకటనలు తెలిపారు సర్పంచ్ ఉప సర్పంచ్ కౌన్సిలర్ కార్పొరేటర్ ఈవెంట్ ఆర్గనైజర్ ఈవెంట్ మేనేజర్లు డాన్స్ మాస్టర్లు యాంకర్లు సాహితి రచన కవులు కళాకారులు బ్రహ్మంగారి నాటక కళాకారులు సంగీత నృత్యం భరతనాట్యం కూచిపూడి కోలాటం చిత్రలేఖనం శిల్పం నాటకం జానపదం మిమిక్రీ అవధానం విద్య వైద్య ఇంద్రజాలం ముకాభినయం హరికథ బుర్రకథ ఒగ్గు కథ రంగస్థలం కళాకారులు వాస్తు జ్యోతిష్యం సైన్స్ అండ్ టెక్నాలజీ భక్తి పురోహితం యోగ కరాటే వ్యవసాయ మ్యూజిక్ టీవీ కళాకారులు హార్మోనియం భజన కల సామాజిక సేవ క్రీడా షార్ట్ ఫిలిం ఉపాధ్యాయులు ఉద్యోగులు విద్యార్థి మహిళా యువజన సంఘాలు పర్యావరణ పరిరక్షణ గ్రామీణ అభివృద్ధి మరియు ప్రజా ప్రతినిధులు వివిధ రంగాల్లో పనిచేస్తున్న వారు ఈ పురస్కారాలకు దరఖాస్తు చేసుకోవచ్చని వారు తెలిపారు పురస్కారాలకు చివరి తేదీ 25-05-2026 దరఖాస్తులు చేసుకోవాలని తెలియజేశారు పురస్కారాల దినోత్సవం జూన్ 07-06-2026 రోజున టీఎన్జీవో భవనం వరంగల్ లో జరుగును పూర్తి వివరాలకు ఈ కింది ఫోన్ నెంబర్లు సంప్రదించగలరు

9100174351

9494400158

## .నూతన వధూవరులను ఆశీర్వదించిన రామ రాజేష్ ఖన్నా



**మన దునియా,వరంగల్ జిల్లా:మే 14**

వరంగల్ జిల్లాలోని రాయపర్తి మండలంలోని బాలాజీ తండా లో గురువారం రోజున అజ్మీర వినోద - మేఘు నాయక్ వారి దంపతుల కనిష్ట పుత్రుడు అజ్మీర వికాస్ నాయక్ - ఉషారాణి రిసెప్షన్ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించిన ఏఐటీయూసీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్, జాతీయ ఆరోగ్య మిషన్ కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ (ఏఐటియుసి అనుబంధం) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా తనతో పాటు ఎన్ హెచ్ ఎం కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు నూకల అంజి యాదవ్ మరియు పెళ్లి కొడుకు అన్నయ్య అజ్మీర విజయ నాయక్ పాల్గొన్నారు...

## ములుగు జిల్లా స్థాయిలో సాంస్కృతిక వైభవం కార్యక్రమాల్లో ఈనెల 18 వ తారీకు లోపు రిజిస్ట్రేషన్ చేసుకోవాలి

**మన దునియా, వాజేడు, మే 14**

ములుగు జిల్లా స్థాయిలో సాంస్కృతిక వైభవం కార్యక్రమంలో భాగంగా వాలీబాల్ క్యారమ్ టగ్ ఆఫ్ వార్ పోటీలు నిర్వహిస్తున్నందుకు వాజేడు మండల పరిధిలో ఉన్న యువతను ప్రోత్సహించి ఈనెల 18వ తారీకు లోపు టీంల వివరాలు రిజిస్ట్రేషన్లు చేసుకోవాల్సి ఉన్నది కావున ఆసక్తి ఉన్న ప్రతి టీం 18వ తారీకు లోపు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి తెలియజేశారు వాజేడు మండలం నుండి వాలీబాల్ టీములు ఎక్కువ ఉన్నందున యువత అందరూ ఎటువంటి ఫీజు రుసుము లేకుండా దరఖాస్తు రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చనితెలియజేశారు రిజిస్ట్రేషన్ చేయించుకోవాల్సిన వారు మండల పరిషత్ అభివృద్ధి అధికారి వాజేడు లో గాని లేదా కలెక్టర్ గారి కార్యాలయంలో రిజిస్ట్రేషన్ చేయించుకోగలరు తెలియజేశారు

# మొక్కజొన్న పంటను వెనువెంటనే గోడౌన్లకు తరలించాలి: కలెక్టర్? ఇలా త్రిపాఠి





**ఆకస్మిక తనిఖీలిజిల్లా కలెక్టర్**
**కేంద్రాల్లో సౌకర్యాలపై ఆరా**
**శ్రీనగం?లోని గౌడౌన్ పరిశీలన**
**అనంతరం శ్రీనగర్‌లోని గోడౌన్?ను కలెక్టర్**

**ఉమ్మడి,నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మన దునియా:**

రైతుల పంట ఉత్పత్తులను సేకరించిన అనంతరం వెనువెంటనే గోడౌన్లకు తరలించాలని కలెక్టర్? ఇలా త్రిపాఠి ఆదేశించారు. మోపాల్ మండలం శ్రీరాంనగర్ తండాలో మార్క్?ఫెడ్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని గురువారం తనిఖీ చేశారు. అలాగే శ్రీనగర్ శివారులోని గోడౌన్?ను సైతం సందర్శించారు.

కేంద్రాల్లో సౌకర్యాలపై ఆరా

ముందుగా కొనుగోలు కేంద్రంను తనిఖీ చేసిన కలెక్టర్?.. రైతులకు అందుబాటులో ఉన్న సదుపాయాలను పరిశీలించారు. మొక్కజొన్న పంట నాణ్యత, తేమ శాతంను స్వయంగా పరిశీలించిన ఆమె.. ఎలక్ట్రానిక్ వేయింగ్ మెషీన్ ద్వారా తూకం సరిగా చేస్తున్నారా లేదా అనే విషయాన్ని తెలుసుకున్నారు. రైతులు పంట ఉత్పత్తులు కేంద్రానికి తెచ్చిన వెంటనే నాణ్యతా ప్రమాణాలకు లోబడి ఉంటే వెంటనే తూకం వేయించాలన్నారు. సేకరించిన పంటను వెనువెంటనే గోడౌన్లకు తరలించాలని ఆదేశించారు.అకాల వర్షాలు కురిస్తే ఇబ్బందులు తలెత్తే ప్రమాదం ఉన్నందున త్వరితగతిన మొక్కజొన్న నిల్వలను గోడౌన్లకు తరలించి జాగ్రత్తగా భద్రపర్చాలన్నారు. అవసరమైన సంఖ్యలో హమాలీలను సమకూర్చుకుని, మొక్కజొన్న రవాణాలో జాప్యానికి తావులేకుండా సరిపడా లారీలు అందుబాటులో ఉండేలా ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని సూచించారు. రైతులకు నిర్దిష్ట గడువు లోపు బిల్లుల చెల్లింపులు జరిగేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. రైతులకు ఏ దశలోనూ అసౌకర్యం కలగకుండా



చూడడం అధికారుల బాధ్యత అని అన్నారు.

శ్రీనగర్?లోని గౌడౌన్? పరిశీలన

అనంతరం శ్రీనగర్?లోని గోడౌన్?ను కలెక్టర్ సందర్శించారు. మొక్కజొన్న నిల్వల అన్?లోడింగ్ తీరును, మొక్కజొన్న బస్తాలను భద్రపరుస్తున్న విధానాన్ని పరిశీలించారు. గోడౌన్?లో పూర్తి సామర్థ్యం మేరకు పంటను నిల్వ చేయాలని, పంటకు ఎలాంటి నష్టం కలుగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో నిల్వ ఉన్న స్టాక్‌ను త్వరితగతిన తరలించేందుకు తగినన్ని లారీలు, ఇతర రవాణా వాహనాలను వెంటనే ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులు, ట్రాన్స్?పోర్ట్ కాంట్రాక్టర్?ను ఆదేశించారు. పూర్తి పారదర్శకంగా, వేగవంతంగా కొనుగోళ్లను పూర్తి చేసేందుకు సంబంధిత అధికారులు, సిబ్బంది సమన్వయంతో కృషి చేయాలని సూచించారు. కలెక్టర్ వెంట తహశీల్దార్ రేఖా నాయక్, ఎంపీడీవో రాముల నాయక్ ముదక్ పల్లి జిపిఓ, సంతోష్, రెవెన్యూ అధికారి, రాజేశ్వర్,,మార్క్?ఫెడ్ సిబ్బంది భాస్కర్ తదితరులున్నారు.

## తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ ఆవిర్భవ దినోత్సవం వేడుకలో పాల్గొన్న అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పోదేం వీరయ్య






**మన దునియా, వాజేడు ,మే 14**

ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ వీరయ్య గారిని ప్రధమంగా గౌరవ స్వాగతం పలికిన పాల్వంచ మరియు కొత్తగూడెం టి జి ఎఫ్ డి సి డివిజన్లో ఘనంగా ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో డిఎం సిబ్బంది కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు తమ నిబద్ధతను చాటుతూ పరస్పర శుభాకాంక్షలు తెలియజేశారు అనంతరం ఆవిర్భావ దినోత్సవ కేక్ కటింగ్ కార్యక్రమంలో పాల్గొని కార్పొరేషన్ అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు అనంతరం క్యాంపు కార్యాలయంలో అందరు ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా రక్తదానం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. పాల్గొన్న వారందరిని గౌరవ చైర్మన్ గారు అభినందించడం జరిగింది కార్పొరేషన్ లో ఉద్యోగం చేస్తూ రిటైర్డ్ అయిన వారికి గౌరవార్థం గా సన్మానించడం జరిగింది. చైర్మన్ వీరయ్య గారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కార్యక్రమాలు అంకితభావంతో పనిచేస్తున్న సిబ్బంది సమిష్టి కృషి వల్లనే సమస్త లాభాలను అందిస్తుంది. ప్రజలు మన్నలను పొందుతుంద ని తెలిపారు అలాగే పర్యావరణ పరిరక్షణలో కార్పొరేషన్ ముందడుగులో కొనసాగుతూ రాష్ట్ర అభివృద్ధికి విశేషంగా దోహద పడుతుందని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో పాల్వంచ కొత్తగూడెం డి ఎం లు పాల్వంచ ఎఫ్ డి వో కార్పొరేషన్ డివిజన్లలో అన్ని విభాగాలు సిబ్బంది జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



మన దునియా
మన అక్షరం - మన ప్రపంచం
మే। శుక్రవారం। 15। 2026



# ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా విద్యా వారోత్సవాలు

## -- జయశంకర్ బడి బాట కార్యక్రమం నిర్వహణ





**మన దునియా,ధర్మసాగర్,మే14**

ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న విద్యా వారోత్సవాలు -- జయశంకర్ బడి బాట కార్యక్రమం సందర్భంగా ఈరోజు తెల్లవారుజామున జెడ్పీహెచ్ఎస్ బాలుర పాఠశాల ధర్మసాగర్ ఆధ్వర్యంలో విద్యార్థులు, ఉపాధ్యాయులతో కలిసి అవగాహన ర్యాలీ నిర్వహించారు.అనంతరం పాఠశాల సెమినార్ హాల్‌లో తల్లిదండ్రుల -- ఉపాధ్యాయుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వార్డు సభ్యురాలు చిలుక ప్రతిభ హాజరయ్యారు. ఇటీవల నిర్వహించిన ఎస్ఎస్‌సి పబ్లిక్ పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను ఆమె అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, "ప్రభుత్వ పాఠశాలలు సమాజ అభివృద్ధికి పునాదులు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత స్థానాలకు చేరుకోవాలి. రానున్న విద్యా సంవత్సరంలో పాఠశాల విద్యార్థుల సంఖ్య పెంపుదలకు నా వంతు సహకారం అందిస్తాను. ఉపాధ్యాయులు నాణ్యమైన విద్య అందిస్తూ ప్రభుత్వ పాఠశాలలపై ప్రజల్లో మరింత విశ్వాసం పెంపొందించాలి" అని అన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.బి. ధర్మ ప్రకాష్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రభుత్వం చేపడుతున్న చర్యలను వివరించారు. విద్యార్థులకు అల్పాహారం, యూనిఫామ్‌తో కూడిన విద్యా కిట్, పాఠ్యపుస్తకాలు మరియు ఇతర విద్యా అవసరాలను ప్రభుత్వం అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సురేష్, పద్మజ, కిరణ్మయి, రామకృష్ణ, సుధీర్ తల్లిదండ్రులు, విద్యార్థులు సమావేశంలో పాల్గొన్నారు.


# అనుమతి లేకుండానే అడ్మిషన్లు తీసుకుంటూ విద్యార్థుల తల్లిదండ్రులను మోసం చేస్తున్న విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలీ



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మన దునియా**

:టూూ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో నిజామాబాద్ జిల్లా విద్యాధికారిని అశోక్ కుమార్ వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా టూూ జిల్లా ప్రధాన కార్యదర్శి జ్వాలా మాట్లాడుతూ నిజామాబాద్ నగరంలో సుభాష్ నగర్ లో మూడు స్కూళ్లు వినాయక నగర్ లో మూడు స్కూళ్లు కంటేశ్వర్ ప్రాంతంలో రెండు స్కూల్లు ఖిల్లా ప్రాంతంలో ఒక స్కూలు మాలపల్లి బోధన్ బస్టాండ్ కి సమీపాన రెండు స్కూల్లో ఎలాంటి అనుమతులు లేకుండా చలాన్లు కట్టకుండా విద్యాశాఖ నుంచి ఎలాంటి అనుమతులు తీసుకోకుండానే విచ్చలవిడి ఫ్లెక్సీలను నగరం మొత్తం ఏర్పాటు చేస్తూ ఏసీ క్యాంపస్లను కొన్ని అయితే సమ్మర్ క్యాంపు ల పేరిట దొరికినాన్ని విద్యార్థులని మాయమాటలతో ప్రలోభాలకు గురి చేస్తూ దొరికిందే సమయాన్ని అరుదుగా తీసుకొని అడ్మిషన్లు కూడా ఆ స్కూల్ లు చేపడుతున్నారు కానీ సమ్మర్ క్యాంపులు నడుపుతున్నటువంటి ఈ తొమ్మిది పాఠశాలలకు కూడా ఎలాంటి స్కూల్ పర్మిషన్ లేదు ఈ విషయాన్ని తల్లిదండ్రులు గమనించక సమ్మర్ క్యాంపులు నడుస్తున్నాయి కాబట్టి స్కూలుకి కూడా పర్మిషన్ ఉందని వారు చెప్పడంతో నమ్మి అడ్మిషన్స్ వేస్తున్నారు ఈ తొమ్మిది స్కూల్లు కూడా నిజామాబాద్ నగరంలో నడిబొడ్డున ఫ్లెక్సీలు, హంగులు ఆర్భాటాలతో ఫీజులు వసూలు చేస్తూ అడ్మిషన్ ఫీజులు అన్ని బుక్ అని అదేవిధంగా బిల్డింగులు కూడా సరిగ్గా లేవు బిల్డింగ్ లీజు డిడి కూడా లేవు. బిల్డింగ్ అగ్రిమెంట్లు లేవు బిల్డింగ్ స్ట్రక్చర్ కూడా ఇప్పటివరకు డీఈఓ ఆఫీస్ లో అందజేసినటువంటి పరిస్థితి లేదు అలాంటి అలాంటి స్కూల్లో నడుస్తున్నప్పటికీ విద్యాధికారులు మాత్రం చూసి చూడనట్టుగా వ్యవహరించడం దారుణమని ఆమె వాపోయారు రోడ్డు మీద వెళ్తున్నప్పుడు విపరీతమైన ఫ్లెక్సీలు ఉన్నాయి తమ పరిధికి సంబంధించినటువంటి దగ్గర ఆయా ఏరియాల్లో కనపడ్డప్పుడు వీటికి పరిమిషన్ ఇవ్వలేధని అయినా నడుస్తున్నాయని కాబట్టి వాటిపై చర్యలు తీసుకోవాలి అని అనుకోవాలి కానీ ఇతరులు వచ్చి ఫిర్యాదు చేస్తేనే రాతపూర్వకంగా చర్యలు తీసుకుంటామని గతంలో నార్త్ ఎంఈఓ చెప్పడం ఆశ్చర్యానికి గురి చేసింది అంటే వాళ్ళకి పర్మిషన్ లేదు అని వాటికి పర్మిషన్ లేదు అని మండల విద్యాధికారులకు తెలిసినప్పటికీ వాళ్లు చర్యలు తీసుకోరు కేవలం విద్యార్థి నాయకులు వెళ్లి లెటర్ ను అందజేసి పేర్లు రాసి ఇచ్చినప్పుడు మాత్రమే చర్యలు తీసుకుంటున్నారు ఇదెక్కడి న్యాయమని ఆమె డిఇఓ అడగడం జరిగింది తక్షణమే ఎలాంటి అనుమతులు లేకుండా నడుస్తున్నటువంటి 9 పరిమిషన్ లేని స్కూల్ లను మూసివేయాలని వాటి యొక్క ఫ్లెక్సీలను కూడా తీయాల్సిందిగా వారికి ఆదేశాలు ఇవ్వాలని లేదంటే తర్వాత విద్యా సంవత్సరానికి కూడా వాళ్లకు పర్మిషన్ కి అర్హత లేదని ఒక స్టేట్మెంట్ ఇవ్వాల్సిందిగా వారికి నోటీసులు ఇవ్వాల్సిందిగా టూస్ ఆధ్వర్యంలో కోరడం జరిగింది దీనికి నిజామాబాద్ విద్యాధికారి స్పందించి తక్షణమే నోటీసులు ఇవ్వాల్సిందిగా సిబ్బందికి ఆదేశాలు ఇవ్వడం జరిగింది వెంటనే వాటిని మూసేయాల్సిందిగా డీఈవో చెప్పారు ఇందుకుగాను నిజామాబాద్ డిఈఓ విద్యార్థి సంఘం తరపున విప్లవ ధన్యవాదాలు కూడా తెలపడం జరిగింది


# మీ ఆరోగ్యం మీ చేతుల్లోనే



శరీరంలో యూరిక్ యాసిడ్ స్థాయి పెరిగినప్పుడు అనేక ఆరోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉంటుంది. ఈ సమస్యలు ముఖ్యంగా ఆర్థరైటిస్, కిడ్నీ సంబంధిత వ్యాధుల రూపంలో కనిపిస్తాయి. అధిక యూరిక్ యాసిడ్ కారణంగా జాయింట్లలో నొప్పులు, వాపులు మొదలవుతాయి. గ్రీన్ కలర్ ఫుడ్స్ దినచర్యలో భాగం చేస్తే ఈ సమస్యను సహజంగా నివారించవచ్చు. పాలకూరలో శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్లు ఎక్కువగా ఉంటాయి. ఇందులో ఉన్న మెగ్నీషియం శరీరంలో యూరిక్ యాసిడ్ స్థాయిని సమతుల్యంగా ఉంచడంలో ముఖ్యపాత్ర పోషిస్తుంది. పాలకూరను రోజూ తీసుకోవడం వల్ల శరీరానికి పుష్కలమైన పోషకాలు అందించడమే కాక.. ఆరోగ్యాన్ని కాపాడేందుకు సహాయపడుతుంది.పచ్చి బఠానీలలో ఫైబర్ అధికంగా ఉంటుంది.. ఇది శరీరానికి కావలసిన శక్తిని అందిస్తుంది. వీటిలో ఉన్న యాంటీఆక్సిడెంట్లు శరీరాన్ని డిటాక్స్ చేయడంలో తోడ్పడతాయి. గౌట్ వంటి సమస్యలను తగ్గించడానికి ఈ బీన్స్ చాలా ఉపయోగపడతాయి.గ్రీన్ టీ శరీరంలోని హానికరమైన వ్యర్థాలను బయటకు పంపడంలో సహాయపడుతుంది. ఈ టీలో ఉండే యాంటీఆక్సిడెంట్లు, ఆహ్లాదకరమైన రుచి యూరిక్ యాసిడ్ స్థాయిలను తగ్గించడంలో తోడ్పడతాయి. ప్రతిరోజూ ఒక కప్పు గ్రీన్ టీ తాగడం వల్ల మంచి ఫలితాలు పొందవచ్చు. సెలరీలో ఉన్న పోషకాలు మూత్రపిండాల పనితీరును మెరుగుపరుస్తాయి. ఇది శరీరంలోని వాపును తగ్గించడంలో కూడా సహాయపడుతుంది. యూరిక్ యాసిడ్ స్థాయిని సమతుల్యంగా ఉంచడంలో ఈ ఆకుకూర సహాయపడుతుంది. అవకాడోలో ఆరోగ్యకరమైన కొవ్వులు అధికంగా ఉంటాయి. ఈ పండు శరీరానికి అవసరమైన ఎనర్జీ అందించే ప్రక్రియను మెరుగుపరుస్తుంది. ఇది శరీరంలోని వ్యర్థ పదార్థాలను వెలుపలికి పంపడంలో సహాయపడుతుంది. యూరిక్ యాసిడ్ స్థాయిని తగ్గించడానికి అవకాడో ఉపయోగపడుతుంది. ఆస్పరాగస్‌లో ఫైబర్, ప్యూరిన్లు సమతుల్యంగా ఉంటాయి. ఇది శరీరంలోని హానికరమైన పదార్థాలను తగ్గించడంలో సహాయపడుతుంది. కాబట్టి ఆస్పరాగస్ ను తగిన మోతాదులో తీసుకోవడం మంచిది.గ్రీన్ బీన్స్ లో ప్యూరిన్లు తక్కువగా ఉంటాయి.. అందుకే ఇవి యూరిక్ యాసిడ్ స్థాయిని నియంత్రించడంలో సహాయపడతాయి.


## నాటు తుపాకీతో కాల్చుకుని యువకుడి బలవన్మరణం

**ఉమ్మడి నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మన దునియా:**



నాటుతుపాకీతో కాల్చుకుని ఓ యువకుడి ప్రాణాలు తీసుకున్నాడు. ఈ ఘటన లింగంపేట మండలంలో గురువారం కలకలం సృష్టించింది. మోతె గ్రామంలో.. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని మోతె గ్రామానికి చెందిన తిలిపితీయా ఇంద్రజిత్ సింగ్ (28) గురువారం ఇంట్లో ఉన్న కుటుంబ సభ్యులను బయటకు పంపివేసి గదిలోకి వెళ్లాడు. తన వద్ద ఉన్న నాటు తుపాకీతో ఛాతిపై కాల్చుకోవడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. భర్త మరణవార్త విని తట్టుకోలేకపోయిన ఇంద్రజిత్ సింగ్ భార్య తీవ్ర మనస్తాపంతో గ్రామ సమీపంలోని కుడికుంటలో దూకి ఆత్మహత్యకు ప్రయత్నించింది. గమనించిన స్థానికులు వెంటనే స్పందించి ఆమెను సురక్షితంగా బయటకు తీసుకొచ్చారు. మృతుడికి సంబంధించిన పూర్తి వివరాలు, ఆత్మహత్యకు గల కారణాలు ఇంకా తెలియాల్సి ఉంది. నాటు తుపాకీని పోలీసులు స్వాధీనం చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సమాచారం.

## బీర్ తాగడం వల్ల కిడ్నీలో రాళ్లు తొలగిపోతాయా?



కిడ్నీలో రాళ్లుంటే బీరు తాగితే కరిగిపోతాయని కొన్ని సార్లు వింటుంటాం. ఇది ఎంత వరకు నిజం. బీర్ రాళ్లను కరిగిస్తుందా, రాళ్ళను పగొలగొట్టి వాటిని బయటకు పంపుతుందా? కానీ ఆరోగ్య నిపుణుల అభిప్రాయం ప్రకారం, ఇది అతిపెద్ద అపోహ. కిడ్నీ మన శరీరంలో చాలా ముఖ్యమైన భాగం. ఇది మన శరీరంలోని టాక్సిన్స్‌ని తొలగించడానికి పని చేస్తుంది. కిడ్నీలో రాళ్ల వల్ల నొప్పి వస్తోందని, చాలా మంది ఆ రాళ్లను తొలగించుకోవడానికి బీరు తాగడం ప్రారంభిస్తారు. ఇప్పుడు బీర్ తాగడం వల్ల కిడ్నీలో రాళ్ల సమస్య తీరుతుందా అనే ప్రశ్న తలెత్తుతోంది. మరి ఈ విషయంలో అసలు నిజం ఏంటో ఇక్కడ తెలుసుకుందాం. ఇది కేవలం అపోహ మాత్రమేనని నిపుణులు చెబుతున్నారు. దీనికి సంబంధించి శాస్త్రీయ ఆధారం లేదు. అధ్యయనం ప్రకారం, బీర్ ఒక ఆల్కహాలిక్ డ్రింక్. ఇది ఒక మూత్రవిసర్జన, దీనిని తాగినప్పుడు సాధారణం కంటే ఎక్కువ మూత్రం ఉత్పత్తి అవుతుంది, ఇది చిన్న రాళ్లను బయటకు తీయడంలో సహాయపడుతుంది, అయితే ఇది ఇప్పటివరకు ఏ అధ్యయనంలో నిరూపించబడలేదు, అందుకే డాక్టర్ రోగికి బీర్ తాగమని సలహా ఇవ్వడు. సిఫార్సు చేయబడదు. రోగి కిడ్నీలో రాళ్ళను తొలగించడానికి ప్రయత్నిస్తున్నప్పుడు బీర్ తాగడం ప్రారంభిస్తే, దాని పర్యవసానాలు తీవ్రంగా ఉండవచ్చు, అది వ్యసనానికి గురయ్యే ప్రమాదాన్ని పెంచుతుంది, అయితే ఎక్కువ బీర్ తాగడం వల్ల మీ శరీరంపై ప్రతికూల ప్రభావం చూపే డీహైడ్రేషన్ కూడా వస్తుంది, మీ మూత్రపిండాలు దెబ్బతింటాయి. అయితే, మద్యం ఏ సందర్భంలోనైనా హానికరం. రెగ్యులర్ బీర్ తాగేవారిలో ఆక్సలేట్ కిడ్నీలో రాళ్లు ఏర్పడే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. రక్తాన్ని శుద్ధి చేయడం, మూత్రాన్ని వడపోత చేయడం, తద్వారా వ్యర్థాలను బయటకు నెట్టివేయడం కిడ్నీల పని, అయితే ఆహారంలో క్యాల్షియం, పొటాషియం, మినరల్స్ అధికంగా ఉండటం వల్ల కిడ్నీల నుంచి వ్యర్థ పదార్థాలు పూర్తిగా తొలగిపోవు. తరువాత, ఈ వ్యర్థ పదార్థాలు క్రమంగా పేరుకుపోతాయి మరియు రాళ్ల రూపాన్ని తీసుకుంటాయి, దీనిని వైద్య భాషలో కిడ్నీ స్టోన్ అంటారు.

## చీజ్ ఆరోగ్యానికి ఎంత మంచిదంటే..?

చీజ్ తో తయారు చేసే ఆహార పదార్థాలు ఎంతో రుచిగా ఉంటాయి. ఇంకా అలాగే చీజ్ కూడా మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. చీజ్ ను తగిన మోతాదులో తీసుకోవడం వల్ల మనం చాలా ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. ఈ చీజ్ ను మితంగా తీసుకోవడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం. చీజ్ లో క్యాల్షియం చాలా ఎక్కువగా ఉంటుంది. ఇది ఎముకలను ధృడంగా ఇంకా ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడుతుంది. చీజ్ ను తీసుకోవడం వల్ల ఎముకలు గుళ్లబారడం ఇంకా ఎముకల పగుళ్లు వంటి సమస్యలు రాకుండా ఉంటాయి.చీజ్ లో ప్రోటీన్ అనేది ఎక్కువగా ఉంటుంది. కండరాలను ఆరోగ్యంగా ఉంచడంలో, దేహ పుష్టికి ప్రోటీన్ అనేది ఎంతో సహాయపడుతుంది. అంతేకాకుండా చీజ్ లో విటమిన్ బి12, విటమిన్ ఎ, ఫాస్పరస్ ఇంకా జింక్ వంటి ఎన్నో పోషకాలు ఉన్నాయి. ఇవి సంపూర్ణ ఆరోగ్యాన్ని అందించడంలో, శరీరంలో రోగనిరోధక శక్తిని పెంచడంలో, చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచడంలో ఇలా చాలా రకాలుగా సహాయపడతాయి. అలాగే బరువు తగ్గడంలో కూడా చీజ్ మనకు సహాయపడుతుంది. ఈ చీజ్ లో క్యాలరీలు, ప్రోటీన్, కొవ్వు పదార్థాలు ఎక్కువగా ఉన్నప్పటికి దీనిని కొద్ది మోతాదులో తీసుకోగానే కడుపు నిండిన భావన కలుగుతుంది.ఇంకా చీజ్ ను తీసుకోవడం వల్ల త్వరగా ఆకలి వేయకుండా ఉంటుంది. అందువల్ల మనం ఇతర ఆహారాలను తక్కువగా తీసుకుంటాము.ఇంకా అలాగే కొన్ని రకాల చీజ్ లు ప్రోబయాటిక్స్ ను ఎక్కువగా కలిగి ఉంటాయి. ఇవి పొట్ట ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో ఇంకా జీర్ణక్రియ సాఫీగా సాగేలా చేయడంలో దోహదపడతాయి. ఈ విధంగా చీజ్ మన ఆరోగ్యానికి చాలా మేలు చేస్తుందని దీనిని తగిన మోతాదులో తీసుకోవడం వల్ల మనం సంపూర్ణ ఆరోగ్యాన్ని సొంతం చేసుకోవచ్చని పోషకాహార నిపుణులు చెబుతున్నారు.కాబట్టి ఖచ్చితంగా చీజ్ ని తినండి. అనేక ఆరోగ్య ప్రయోజనాలని పొందండి.



# రాణించిన ప్రభ్‌సిమ్రన్, ఒమర్జాయ్...

# సరిగ్గా 200 పరుగులు చేసిన పంజాబ్

**ముంబై ఇండియన్స్‌కు 201 పరుగుల లక్ష్యం నిర్దేశించిన పంజాబ్ కింగ్స్**

**హాఫ్ సెంచరీతో రాణించిన ఓపెనర్ ప్రభ్‌సిమ్రన్ సింగ్**

**ముంబై బౌలర్లలో నాలుగు వికెట్లతో చెలరేగిన శార్దూల్ ఠాకూర్**

**చివర్లో మెరుపు ఇన్నింగ్స్ ఆడిన అజ్మతుల్లా ఒమర్జాయ్**

**శార్దూల్ దెబ్బకు తడబడినా.. చివరికి భారీ స్కోరు సాధించిన పంజాబ్**

ధర్మశాల వేదికగా జరుగుతున్న ఐపీఎల్ మ్యాచ్‌లో పంజాబ్ కింగ్స్ భారీ స్కోరు సాధించింది. ముంబై ఇండియన్స్‌తో జరుగుతున్న ఈ మ్యాచ్‌లో టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ చేసిన పంజాబ్, నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 200 పరుగులు చేసింది. ఓపెనర్ ప్రభ్‌సిమ్రన్ సింగ్ (57) అద్భుతమైన హాఫ్ సెంచరీతో రాణించగా, చివర్లో అజ్మతుల్లా ఒమర్జాయ్ (38) మెరుపు ఇన్నింగ్స్ ఆడాడు. ముంబై బౌలర్లలో శార్దూల్ ఠాకూర్ నాలుగు వికెట్లతో ఆకట్టుకున్నాడు.టాస్ గెలిచి ఫీల్డింగ్ ఎంచుకున్న ముంబైకి పంజాబ్ ఓపెనర్లు శుభారంభం అందించారు. ముఖ్యంగా ప్రభ్‌సిమ్రన్ సింగ్ కేవలం 32 బంతుల్లో 6 ఫోర్లు, 4 సిక్సర్లతో 57 పరుగులు చేసి స్కోరు బోర్డును పరుగులు పెట్టించాడు. అయితే, ప్రభ్‌సిమ్రన్ ఔటైన తర్వాత పంజాబ్ ఇన్నింగ్స్ ఒక్కసారిగా తడబడింది. శార్దూల్ ఠాకూర్ తన ఒకే ఓవర్లో శ్రేయస్ అయ్యర్, సూర్యాంశ్ షెడ్గే వికెట్లు తీసి పంజాబ్‌ను దెబ్బకొట్టాడు. దీంతో పంజాబ్ 140 పరుగులకే 7 వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. ఈ దశలో అజ్మతుల్లా ఒమర్జాయ్ అద్భుతంగా ఆడాడు. కేవలం 17 బంతుల్లో 2 ఫోర్లు, 4 సిక్సర్లతో 38 పరుగులు చేసి జట్టు స్కోరును పెంచాడు. అతనికి తోడుగా విష్ణు వినోద్ (15లి), జేవియర్ బార్ట్‌లెట్ (18లి) కూడా చివరి ఓవర్లలో విలువైన పరుగులు జోడించడంతో పంజాబ్ 200 పరుగుల మార్కును అందుకుంది. ముంబై బౌలర్లలో శార్దూల్ 4 వికెట్లు, దీపక్ చాహర్ 2 వికెట్లు తీశారు. ముంబై ఇండియన్స్ ఈ భారీ లక్ష్యాన్ని ఎలా ఛేదిస్తుందో చూడాలి.



# తిలక్ వర్మ డైనమిక్ బ్యాటింగ్..

# పంజాబ్‌పై ముంబై థ్రిల్లింగ్ విక్టరీ

**పంజాబ్ కింగ్స్‌పై 6 వికెట్ల తేడాతో ముంబై ఇండియన్స్ విజయం**

**201 పరుగుల భారీ లక్ష్యాన్ని 19.5 ఓవర్లలో ఛేదించిన ముంబై**

**కేవలం 33 బంతుల్లో 75 పరుగులు చేసి అజేయంగా నిలిచిన తిలక్ వర్మ**



ధర్మశాల వేదికగా జరిగిన ఐపీఎల్ మ్యాచ్‌లో ముంబై ఇండియన్స్ అద్భుత విజయాన్ని నమోదు చేసింది. పంజాబ్ కింగ్స్‌తో జరిగిన ఉత్కంఠభరిత పోరులో 6 వికెట్ల తేడాతో గెలుపొందింది. 201 పరుగుల భారీ లక్ష్యాన్ని ఆఖరి ఓవర్లో ఛేదించింది. యువ బ్యాటర్ తిలక్ వర్మ (75లి) అజేయ అర్ధ శతకంతో జట్టు విజయంలో కీలక పాత్ర పోషించగా, బౌలింగ్‌లో శార్దూల్ ఠాకూర్ నాలుగు వికెట్లతో సత్తా చాటాడు.టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకున్న ముంబై ముందు పంజాబ్ 201 పరుగుల భారీ లక్ష్యాన్ని నిర్దేశించింది. పంజాబ్ ఇన్నింగ్స్‌లో ఓపెనర్ ప్రభ్‌సిమ్రన్ సింగ్ (32 బంతుల్లో 57) హాఫ్ సెంచరీతో మెరవగా, చివర్లో అజ్మతుల్లా ఒమర్జాయ్ (17 బంతుల్లో 38) మెరుపు ఇన్నింగ్స్‌తో స్కోరును 200కు చేర్చాడు. ముంబై బౌలర్లలో శార్దూల్ ఠాకూర్ 39 పరుగులిచ్చి 4 కీలక వికెట్లు పడగొట్టి పంజాబ్ జోరుకు అడ్డుకట్ట వేశాడు.భారీ లక్ష్య ఛేదనలో ముంబైకి ఓపెనర్ రియాన్ రికిల్టన్ (23 బంతుల్లో 48) అదిరిపోయే ఆరంభాన్నిచ్చాడు. మధ్యలో స్వల్ప వ్యవధిలో వికెట్లు కోల్పోయి ఒత్తిడిలో పడినప్పటికీ, క్రీజులోకి వచ్చిన తిలక్ వర్మ మ్యాచ్ స్వరూపాన్నే మార్చేశాడు. కేవలం 33 బంతుల్లో 6 ఫోర్లు, 6 సిక్సర్లతో 75 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. అతనికి విల్ జాక్స్ (10 బంతుల్లో 25లి) చక్కటి సహకారం అందించడంతో ముంబై మరో బంతి మిగిలి ఉండగానే విజయాన్ని అందుకుంది.టోర్నీ నుంచి ఇప్పటికే ఎలిమినేట్ అయిన ముంబై ఇండియన్స్ ఈ విజయంతో పంజాబ్ కింగ్స్ అవకాశాలను దెబ్బతీసింది. పంజాబ్ ప్రస్తుతం పాయింట్ల పట్టికలో నాలుగో స్థానంలో ఉన్నప్పటికీ, ఇతర మ్యాచ్ ల ఫలితాలు ఆ జట్టు అవకాశాలపై ప్రభావం చూపుతాయి.

# పంజాబ్‌తో పోరు.. ముంబై ఇండియన్స్ కి తొలిసారి కెప్టెన్‌గా బుమ్రా

**పంజాబ్‌తో మ్యాచ్‌లో టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకున్న ముంబై**

**గాయంతో హార్దిక్, వ్యక్తిగత కారణాలతో సూర్యకుమార్ దూరం**

**ముంబై ఇండియన్స్‌కు తొలిసారి కెప్టెన్‌గా జస్‌ప్రీత్ బుమ్రా**

**ప్లేఆఫ్స్ రేసులో నిలవడానికి పంజాబ్‌కు ఈ మ్యాచ్ కీలకం**

**ముంబై ఇప్పటికే టోర్నీ నుంచి నిష్క్రమణ**

ధర్మశాలలోని హిమాచల్ ప్రదేశ్ క్రికెట్ అసోసియేషన్ స్టేడియం వేదికగా పంజాబ్ కింగ్స్‌తో మ్యాచ్‌లో ముంబై ఇండియన్స్ టాస్ గెలిచి ఫీల్డింగ్ ఎంచుకుంది. రెగ్యులర్ కెప్టెన్ హార్దిక్ పాండ్యా గాయం నుంచి ఇంకా పూర్తిగా కోలుకోకపోవడం, స్టార్ బ్యాటర్ సూర్యకుమార్ యాదవ్ వ్యక్తిగత కారణాలతో అందుబాటులో లేకపోవడంతో, స్టార్ పేసర్ జస్‌ప్రీత్ బుమ్రా తొలిసారిగా ముంబై జట్టుకు సారథ్యం వహిస్తున్నాడు.టాస్ గెలిచిన అనంతరం బుమ్రా మాట్లాడుతూ... “చల్లని వాతావరణం కారణంగా పిచ్ బౌలింగ్‌కు అనుకూలిస్తుందని భావించి ఈ నిర్ణయం తీసుకున్నాం. మిగిలిన మూడు మ్యాచ్‌లలో స్వేచ్ఛగా ఆడి, కొన్ని జట్ల అవకాశాలను దెబ్బతీస్తాం” అని తెలిపాడు. మరోవైపు, పంజాబ్ కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ మాట్లాడుతూ, తాము కూడా బౌలింగ్ తీసుకోవాలనే అనుకున్నామని చెప్పాడు. పంజాబ్ జట్టు మూడు మార్పులతో బరిలోకి దిగుతోంది. హర్‌ప్రీత్ బ్రార్, జేవియర్ బార్ట్‌లెట్, అజ్మతుల్లా ఒమర్జాయ్‌లకు తుది జట్టులో చోటు దక్కింది. ఈ ఐపీఎల్ సీజన్‌లో పంజాబ్ కింగ్స్ ప్రస్థానం ఆరంభంలో అద్భుతంగా సాగింది. తొలి ఏడు మ్యాచ్‌లలో ఆరు గెలిచి పటిష్ఠంగా కనిపించినా, ఆ తర్వాత వరుసగా నాలుగు మ్యాచ్‌లలో ఓడిపోయి ప్లేఆఫ్స్ అవకాశాలను సంక్లిష్టం చేసుకుంది. ప్రస్తుతం 11 మ్యాచ్‌లలో 13 పాయింట్లతో నాలుగో స్థానంలో ఉన్న పంజాబ్‌కు ఈ మ్యాచ్ గెలవడం అత్యంత కీలకం. మరోవైపు, ముంబై ఇండియన్స్ ఇప్పటికే ప్లేఆఫ్స్ రేసు నుంచి నిష్క్రమించింది. 11 మ్యాచ్‌లలో కేవలం 6 పాయింట్లతో తొమ్మిదో స్థానంలో ఉన్న ముంబై, మిగిలిన మ్యాచ్‌లలో గెలిచి గౌరవంగా టోర్నీని ముగించాలని చూస్తోంది.

జట్ల వివరాలు:

ముంబై ఇండియన్స్: రియాన్ రికెల్టన్ (ఽఎ), నమన్ ధీర్, తిలక్ వర్మ, షెర్ఫేన్ రూథర్‌ఫోర్డ్, విల్ జాక్స్, రాజ్ బావా, కార్బిన్ బాష్, దీపక్ చాహర్, శార్దూల్ ఠాకూర్, జస్‌ప్రీత్ బుమ్రా (ఽ), రఘు శర్మ.

ఇంపాక్ట్ సబ్స్: రోహిత్ శర్మ, మయాంక్ రావత్, రాబిన్ మింజ్, క్రిష్ భగత్, ట్రెంట్ బౌల్ట్.

పంజాబ్ కింగ్స్: ప్రభ్‌సిమ్రాన్ సింగ్ (ఽఎ), ప్రియాన్ష్ ఆర్య, కూపర్ కనోలీ, శ్రేయస్ అయ్యర్ (ఽ), సూర్యాంశ్ షెడ్గే, శశాంక్ సింగ్, అజ్మతుల్లా ఒమర్జాయ్, మార్కో జాన్సెన్, జేవియర్ బార్ట్‌లెట్, అర్ష్‌దీప్ సింగ్, యజువేంద్ర చాహల్.

ఇంపాక్ట్ సబ్స్: హర్‌ప్రీత్ బ్రార్, విజయ్‌కుమార్ వైశక్, మిచెల్ ఓవెన్, ప్రవీణ్ దూబే, విష్ణు వినోద్.



# టీమిండియా ఎ జట్టుకు కెప్టెన్ గా తిలక్ వర్మ... యువ ఆటగాళ్లకు చోటు

**భారత్, శ్రీలంక, ఆఫ్ఘనిస్థాన్ ‘ఏ’ ముక్కోణపు సిరీస్**

**రియాన్ పరాగ్‌కు వైస్ కెప్టెన్ బాధ్యతలు**

**వైభవ్ సూర్యవంశీకి చోటు**

వచ్చే నెల శ్రీలంకలో జరగనున్న వన్డే ట్రై-సిరీస్‌లో స్టార్ ఎడమచేతి వాటం ఆటగాడు తిలక్ వర్మ ఇండియా ‘ఏ’ పురుషుల క్రికెట్ జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరించనున్నాడు. ఆఫ్ఘనిస్తాన్ ‘ఏ’ జట్టు కూడా పాల్గొంటున్న ఈ సిరీస్ కోసం బీసీసీఐ గురువారం భారత ఎ జట్టును ప్రకటించిందియువ ఆటగాడు రియాన్ పరాగ్‌కు వైస్ కెప్టెన్ బాధ్యతలు అప్పగించింది. దేశవాళీ క్రికెట్?లో రికార్డులు సృష్టించిన 15 ఏళ్ల వైభవ్ సూర్యవంశీ కూడా భారత్ ‘ఏ’ జట్టులోకి ఎంపికయ్యాడు.భారత ‘ఏ’ జట్టులో హిట్టర్లకు కొదవలేదు. ఓపెనర్‌గా అభిషేక్ శర్మ విధ్వంస బ్యాటింగ్‌కు సిద్ధంగా ఉండగా, మిడిల్ ఆర్డర్‌లో ఆయుష్ బదోని, రమణ్‌దీప్ సింగ్ వంటి ఫినిషర్లు ఉన్నారు. బౌలింగ్ విభాగంలో స్పిన్, ఫేస్ విభాగాల్లో యువ ఆటగాళ్లకు పెద్దపీట వేశారు. ఈ ముక్కోణపు సిరీస్ టైటిల్ కోసం మాత్రమే కాకుండా, యువ ఆటగాళ్ళకు సీనియర్ జట్టులోకి వెళ్ళడానికి మంచి అవకాశం. జూన్ 9వ తేదీన ముక్కోణపు పోరు ప్రారంభం కానుంది.

ఇండియా ‘ఏ’ స్క్వాడ్ తిలక్ వర్మ (కెప్టెన్), ప్రియాన్ష్ ఆర్య, వైభవ్ సూర్యవంశీ, రియాన్ పరాగ్, ఆయుష్ బదోని, నిషాంత్ సింధు, హర్ష్ దూబే, సూర్యవంశ్ షెడ్జె, ప్రభ్‌సిమ్రాన్ సింగ్, కుమార్ కుషాగ్ర, విప్రజ్ నిగమ్, యష్ ఠాకూర్, యుధ్ వీర్ సింగ్, అన్షుల్ కాంబోజ్, అర్షద్ ఖాన్ ఉన్నారు.



మన దునియా
మన అక్షరం - మన ప్రపంచం
RNI Number TTTTTT/2023/85680

## ఆ వివాదం నాలో మార్పు తెచ్చింది... లోకజ్ఞానం పెంచుకున్నా: నిత్యా మీనన్



ప్రభాస్ గురించి జర్నలిస్టు అడిగిన ప్రశ్నకు నిత్యామీనన్ సమాధానంపై అప్పట్లో దుమారం

ఒక్క మాటను పట్టుకుని రాద్ధాంతం చేశారన్న నిత్యామీనన్

ఆ సంఘటన తర్వాత అందరి దగ్గర నిజాయతీగా ఉండకూడదని నిర్ణయించుకున్నానని వెల్లడి

తన కెరీర్ ప్రారంభంలో ఒక హీరో గురించి అడిగిన ప్రశ్న, ఆ తర్వాత తనను ఇబ్బంది పెట్టిందని, దీంతో తాను లౌక్యంగా మాట్లాడడం నేర్చుకున్నానని ప్రముఖ సినీ నటి నిత్యామీనన్ అన్నారు. ఆమె కెరీర్ ప్రారంభంలో ఒక జర్నలిస్ట్ అడిగిన ప్రశ్నకు స్పందిస్తూ, "ప్రభాస్ ఎవరు?" అని రిప్లయ్ ఇవ్వడం అప్పట్లో చర్చకు దారి తీసింది. ఈ అంశంపై ఇటీవలి ఇంటర్వ్యూలో ఆమె స్పందించారు.ఆ సమయంలో తాను చాలా అమాయకంగా ఉండేదానని, ఒక్క మాటను పట్టుకుని రాద్ధాంతం చేయడం తనను చాలా ఇబ్బందికిగురిచేసిందని అన్నారు. తన నిజాయతీని, అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని కొంతమంది ఈ విషయాన్ని పెద్దది చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆ సంఘటన తర్వాత అందరి దగ్గర నిజాయతీగా ఉండడం పనికిరాదన్న విషయం అర్థమైందని వెల్లడించారు.కొన్నిసార్లు తెలివిగా మాట్లాడటం అవసరమని తాను తెలుసుకున్నానని అన్నారు. ప్రతి ఒక్కరు తన నిజాయతీకి అర్హులు కారని అర్థమైందని ఆమె పేర్కొన్నారు. ఆ తర్వాత తాను లోకజ్ఞానాన్ని పెంచుకున్నానని అన్నారు. నాడు ప్రభాస్ అంశం కారణంగా తాను ఎంతో ఇబ్బందిపడ్డానని వాపోయారు. దాదాపు రెండు సంవత్సరాల పాటు సినిమాలకు దూరంగా ఉండి, తనను తాను తెలుసుకోవడానికి ప్రయత్నించానని తెలిపారు. ఆ సమయంలో కొన్ని ఫేక్ ఫొటోలు సృష్టించి తనను మానసికంగా కృంగదీసే ప్రయత్నం చేశారని అన్నారు. ఇలాంటి ఘటనలు తనకు జీవితంలో ఎంతో నేర్పాయని, అప్పటి నుంచి తాను మనుషులను అంచనా వేయడంలో చాలా మారిపోయానని వెల్లడించారు.

## శర్వానంద్ సరసన ఛాన్స్ కొట్టేసిన మానస వారణాసి!

శర్వానంద్, శ్రీను వైట్ల కాంబినేషన్లో సినిమా

టైమ్ ట్రావెల్ ఫిక్షన్ కథాంశం

మానసను ఖరారు చేసినట్టు సమాచారం

టాలీవుడ్ స్టార్ శర్వానంద్, వరుస హిట్‌లతో దూసుకుపోతూ తన మార్కెట్‌ను పెంచుకుంటున్నారు. తాజాగా ఆయన సీనియర్ దర్శకుడు శ్రీనువైట్లతో చేతులు కలపడం ప్రేక్షకుల్లో ఆసక్తిని పెంచింది. శ్రీనువైట్ల అంటేనే మనకు గుర్తొచ్చేది కడుపుబ్బ నవ్వించే వినోదం. అయితే ఈసారి ఆయన కేవలం కామెడీకే పరిమితం కాకుండా, దానికి 'టైమ్ ట్రావెల్' అనే సైన్స్ ఫిక్షన్ కాన్సెప్ట్‌ను జోడిస్తున్నారు. శర్వానంద్ టైమింగ్‌కు, శ్రీనువైట్ల మార్క్ హ్యూమర్‌కు తోడు సైన్స్ ఫిక్షన్ ఎలిమెంట్స్ తోడైతే బాక్సాఫీస్ వద్ద సరికొత్త మేజిక్ జరుగుతుందని చిత్రబృందం భావిస్తోంది. ఏకే ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై అనిల్ సుంకర నిర్మిస్తున్న ఈ చిత్రం 2026 జులైలో సెట్స్ పైకి వెళ్లనుంది. వచ్చే ఏడాది సంక్రాంతి బరిలో ఈ సినిమాను నిలపాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు.





## ఎత్తుల భయాన్ని జయించా: రష్మిక

ఎంతో కాలంగా ఉన్న ఎత్తుల భయాన్ని జయించానన్న రష్మిక

మైసా సినిమాలో 80 అడుగుల ఎత్తు నుంచి దూకిన రష్మిక

ఇన్స్టాలో 90 మిలియన్లకు పైగా లైక్స్ సాధించిన రష్మిక-విజయ్ యాడ్

ప్రస్తుతం కొచ్చిలో 'మైసా' చిత్ర షూటింగ్‌లో ఉన్న రష్మిక, తనకు ఎంతో కాలంగా ఉన్న 'ఎత్తుల భయాన్ని' అధిగమించినట్లు సోషల్ మీడియాలో పేర్కొన్నారు. రవీంద్ర పుల్లె దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమా కోసం ఆమె డూప్ లేకుండా 80 అడుగుల ఎత్తు నుంచి దూకి అందరినీ ఆశ్చర్యపరిచారు. ఈ క్రమంలో ఆమె చేతులు, కాళ్లకు గాయాలైనా లెక్కచేయకుండా షూటింగ్‌ను కొనసాగించడం ఆమె అంకితభావానికి నిదర్శనం. అడవులు, ట్రెక్కింగ్‌లు, వర్షాల మధ్య ఈ షూటింగ్ తనకు కొత్త శక్తిని ఇచ్చిందని ఆమె ఆనందం వ్యక్తం చేశారు.మరోవైపు, రష్మిక - విజయ్ దేవరకొండ జోడీ సోషల్ మీడియాలో సంచలనం సృష్టిస్తోంది. వీరిద్దరూ కలిసి నటించిన ఒక వాణిజ్య ప్రకటన ఇన్‌స్టాగ్రామ్‌లో 9.1 మిలియన్లకు పైగా లైక్స్ సాధించి, ప్రపంచవ్యాప్తంగా అత్యధిక లైక్స్ పొందిన రెండో ప్రకటనగా రికార్డు సృష్టించింది. విశేషమేమిటంటే, ఈ జాబితాలో 11.5 మిలియన్ల లైక్స్‌తో మొదటి స్థానంలో ఉన్నది కూడా ఈ జోడీకి సంబంధించిన మరో ప్రకటన కావడం విశేషం. ప్రస్తుతం వీరిద్దరూ కలిసి 'రణబాలి' అనే చిత్రంలో నటిస్తున్నారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY AAKULA SUDHAKAR, PUSHPALATHA PUBLICATIONS AND PRINTING, HNo: 1-83, B.C.Colony, BOLLONIPALLY ARSHANPALLY, NALLA-BELLY MANDALAM, WARANGAL DIST - 506349, TELANGANA STATE, PUBLISHED PUSHPALATHA PUBLICATIONS HNo. 1-83, B.C.Colony, BOLLONIPALLY ARSHANPALLY, NALLABELLY MANDALAM, WARANGAL DIST- 506349.TELANGANA STATE,TITEL-code : RNI NUMBER ; TELTEL-2023/85680, Cell No: 9603969335, MANADUNIA 2022 @ gmail.com